# ఆంధ్రప్రదేశ్ రహదార్లు సెక్టారు ప్రాజెక్టు

## చిత్తూరు–పుత్తూరు రహదారి – కార్యనిర్వాహణ సారాంశము

**1. ఉపోద్ఘాతము**

రాష్ట్రంలోని ప్రధాన రహదారుల ప్రణాళిక, నిర్మాణ–నిర్వాహణ బాధ్యతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారులు మరియు భవనముల శాఖ (ఆర్ & బి), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ (ఎ.పి.ఆర్.డి.సి) కి అప్పగించింది. ఎంపిక చేసిన రహదారులలో నాణ్యతాయుతమైన, భద్రతాయుతమైన రహదారులను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ (ఎ.పి.ఆర్.డి.సి) ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ ప్రపంచబ్యాంక్ ఆర్థిక సహాయంతో ఆంధ్రప్రదేశ్ రహదార్లు సెక్టారు ప్రాజెక్టు (ఎ.పి.ఆర్.ఎస్.పి) ను ప్రతిపాదించింది. ఇది గతంలో రాష్ట్ర కీలక సదుపాయాల కల్పనకై అనుమతించిన ఋణ వెసులుబాటుకు కొనసాగింపే. ఈ పథకంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ 900 కి.మీ. నిడివి గల రహదారుల నిర్మాణానికి, సామాజిక అంచనాలకు, పునర్నిర్మాణ ఆచరణ ప్రణాళిక రచనకై సలహాదారులను సంప్రదించింది. ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ మరియు పునరావాస విధానం (ఎ.పి.ఆర్.ఆర్.పి) 2005, ప్రతిపాదికను ప్రతిపాదిత రహదారుల మెరుగుదలకై తగు అంచనాలను రూపొందించాల్సింది ఉంది అని పునర్నిర్మాణ ఆచరణా ప్రణాళిక (ఆర్.ఎ.పి) ని తయారు చేయడం జరిగింది. ప్రస్తుత ప్రమాణ పత్రం (డాక్యుమెంట్) చిత్తూరు నుండి పుత్తూరు వరకు 60 కి.మీ. దూరం గల రహదారి విస్తరణను చేపట్టాల్సిందిగా సామాజిక యాజమాన్య ప్రణాళికను (ఎస్.ఎమ్.పి) తయారుచేయాలని తెలియజేస్తుంది. ఈ రహదారి దశ–1 ప్రాజెక్టు రోడ్లలో ఒక్క ప్రాజెక్టు మాత్రమే.

**2. ఆంధ్రప్రదేశ్ రహదారుల సెక్టార్ పథకము:–** ప్రధానంగా ఈ ప్రాజెక్టు నందు 3 అంశములు ఉన్నవి. అవి

**అంశము ఎ.** రహదారుల అభివృది:– వివిధ ట్రాఫిక్ అధ్యయనముల ఆధారంగా ఈ రహదారి అభివృద్ధి అంశమును వివిధ ఉప అంశములుగా విభజించడం జరిగినది. అందులో

**1. రహదారి అభివృద్ధి మరియు నాణ్యతను మెరుగుపరుచడము:–** ఇందులో భాగంగా ముఖ్యమైన విషయాల ఆధారంగా ప్రపంచబ్యాంక్ ఆర్థిక సహాయంతో రహదారులను వెడల్పు మరియు బలపర్చుటకు 900 కి.మీ. రహదారులను గుర్తించడం జరిగింది.

**2. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యము:–** ఇందులో భాగంగా ఎక్కువ ట్రాఫిక్ సాంద్రత కల్గినటువంటి 1200 కి.మీ. రహదారులను గుర్తించడం జరిగినది.

**3. ఫలితము మరియు పనితనము:–** ఆధార రహదారి కాంట్రాక్టు ఈ అంశము క్రింద దాదాపు 6500 కి.మీ. రహదారులను గుర్తించడం జరిగినది.

**అంశము బి.** వ్యవస్థకు బలము చేకూర్చు అంశము:– ఇందులో ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి సంస్థను స్థిరీకరించడము మరియు బలము చేకూర్చడం.

**అంశము సి.** రహదారి భద్రతా అంశము:– ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి సంస్థ/రహదారులు భవనముల శాఖకు ట్రాఫిక్ యాజమాన్యము మరియు ఇతర రహదారి భద్రత విషయములతో మెరుగైన సాంకేతిక పరమైన పరిష్కారాల ద్వారా ఈ అంశము సహాయపడుతుంది.

**3. ప్రతిపాదిత సామాజిక యాజమాన్య ప్రణాళిక యొక్క ముఖ్య ఆశయాలు/ఉద్దేశాలు ఏమనగా:–**

1. అనైచ్ఛిక/ఇష్టంలేని పునరావాసమును సాధ్యమైనంతవరకు తగ్గించడము, ప్రత్యామ్నాయాలను కనుగొనడము.
2. అనైచ్ఛిక పునరావాసము తప్పనిసరి అయితే, దానివలన వచ్చు సామాజిక ప్రభావాలను అంచనావేసి అనుగుణమైన

చర్యలను ప్రతిపాదించడం.

3. సంబంధిత వ్యక్తులతో చర్చించడము, మరియు చర్చల ఫలితాలను సామాజిక యాజమాన్య ప్రణాళికతో సరిపోల్చడం.

4. పునఃనిర్మాణము మరియు పునరావాస చర్యలు మరియు ప్రణాళిక, అమలు పరుచుట మరియు అజమాయిషీ చేయుటకు వ్యవస్థీకృత యంత్రాంగమును అభివృద్ధిపరుచుట.

5. షెడ్యూలు తెగలు మరియు యితర నిరర్ధక సమూహాలకు సంబంధించిన ఇతర సామాజిక అంశాలను గుర్తించడం మరియు రహదారి భద్రత మరియు పథకమునకు సంబంధించిన అంశాలను గుర్తించుటకు ప్రణాళికను సామాజిక యాజమాన్య ప్రణాళికను రూపొందించడము.

**4. విధాన కల్పనా క్రమం:-**

సామాజిక యాజమాన్య ప్రణాళిక, ప్రాజెక్టు అమలు వల్ల నష్టపోయే వ్యక్తులతోనూ, ఇతర ప్రభావిత వ్యక్తులతోనూ సవివరంగా చర్చించిన మీదటే రూపొందించబడింది. ఇందుకు విస్తృత క్షేత్ర స్థాయి సర్వే ఫలితాలు, గుంపు చర్చల ద్వారా వెలువడిన సమస్యలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. ఈ ప్రాథమిక అంశాల ప్రాతిపదికనే అవసరమైన సవివర సమాచారాన్ని సేకరించడం జరిగింది. ఈ సేకరించిన అంశాలే ప్రభావిత సమూహాల సామాజిక ఆర్థిక నేపథ్యాన్ని, వారి సమస్యల్ని అంచనా వేసేందుకై దోహదపడింది. తద్వారా రహదారి విస్తరణకు అవసరమయ్యే భూసేకరణ, విస్తరణలో నష్టపోయే నిర్మాణాల గుర్తింపు, ఆపై రహదారి విస్తరణలో నష్టపోయే కుటుంబాల గుర్తింపు కీలకాంశాలుగా నమోదైనాయి.

**5. ప్రాజెక్టు అమలు ప్రాంతం:-**

చిత్తూరు-పుత్తూరుల మధ్య ప్రతిపాదించిన రహదారి రాష్ట్ర దక్షిణ పశ్చిమ దిశలో తమిళనాడు సరిహద్దును తాకనుంది. ఈ రహదారి చిత్తూరు పట్టణంలో 31/200 కి.మీ. వద్ద మొదలై ఈశాన్య దిశలో గంగాధరం, నెల్లూరు, ఎస్.ఆర్.పురం, కొండపల్లి, తయ్యూరు, కార్వేటినగర్‌ల మీదుగా పుత్తూరులోని 64/100 కి.మీ. వద్ద అంతమౌతుంది. ఈ రహదారి జాతీయ రహదారి-205 లను అనుసంధానం చేస్తూ, అంతరాష్ట్ర రవాణాకు కీలకమౌతుంది. ఈ చిత్తూరు - పుత్తూరు రహదారి పథకం వ్యవసాయ సాగుభూములు, బంజరు-రాతినేలలు గుండా పోతూ, సుమారు 500-700 మీటర్ల నిడివిన నిర్మిత నిర్మాణాల గుండా పోతుంది.

ఈ ప్రతిపాదిత రహదారి మెరుగుదల, తిరుత్తణి కూడలిలో (కి.మీ. 31/200-61/200) నాలుగురోడ్ల నిర్మాణం. తిరుత్తణి నుండి పుత్తూరు దిశగా (కి.మీ. 61/200-64/100) రెండు రోడ్లు నిర్మాణంతో కూడుకొని వున్నది. పథక రూపకల్పనలో కీలక మలుపులు, వంతెనలను కలిపే రహదార్లు, మురుగునీటి వ్యవస్థల నిర్మాణాల చోటు చేసుకుని ఉన్నవి. రహదారిని ఆనుకుని వున్న నిర్మాణాల సంరక్షణార్ధం, ఉన్నత సాంకేతిక ప్రమాణాలతో నిర్మాణం చేపట్టాల్సివుంది. ప్రతిపాదిత అభివృద్ధి పనుల్లో అత్యధికం రహదారికి కుడివైపునే ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగింది. రోడ్డు విస్తరణ మరియు అభివృద్ధి పనులు రహదారికి కుడివైపునే ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగింది. రోడ్డు విస్తరణ మరియు అభివృద్ధి పనులు రహదారికి కుడివైపు అనువుగానిచోట భూసేకరణ చేపట్టడం జరుగుతుంది. క్రింది పట్టికలో ప్రతిపాదిత విస్తరణ అభివృద్ధి పనులను పేర్కొనడం జరిగింది.

**6. ప్రాజెక్టు ప్రభావాలు:-**

ప్రతిపాదిత చిత్తూరు-పుత్తూరు రహదారి అభివృద్ధి సుమారు 39 హెక్టార్ల భూసేకరణ అవసరమై ఉంది. ఇందులో ప్రధానంగా బైపాస్ నిర్మాణం కీలక మలుపుల మెరుగుదలకు అనివార్యం. ఇందులో రహదారిని ఆనుకుని ఉన్న నిర్మాణాలు ఉన్నాయి. ఈ రహదారి విస్తరణ కారణంగా సుమారు 601 కుటుంబాలకు నష్టం వాటిల్లుతుంది. సుమారు 134 కుటుంబాలను తరలించాల్సి ఉంది. ఈ 601 కుటుంబాల్లో 2,528 మంది బాధితులున్నారు. వీరిలో 431 మంది స్వంత ఆస్థిదార్లు, 105 మంది ప్రభుత్వ భూమిని కబ్జా చేసినవారు, 24 మంది గుడిసెదార్లు, 26 మంది కౌలుదార్లు, 15 మంది చలన నివాసితులు. ఈ బాధితుల్లో 440 బడుగు వర్గాల వారు, 89 మంది షెడ్యూల్డ్ కులాలకు, 21 మంది షెడ్యూల్డ్ తెగలకు, 90 మంది మహిళ మీద ఆధార పడ్డ కుటుంబాలు, బాధితుల్లో అత్యధికులు పేదరికంలో వున్నవారే. 220 మంది వరకూ ఈ అట్టడుగు వర్గాలకు

చెందిన వారు కానప్పటికీ పేదవారే. పట్టిక 1 లో నష్టపరిహార వివరాలను పొందుపర్చడం జరిగింది. ఈ నష్టపరిహారం పునః పరిష్కార ఆచరణా ప్రణాళికా (ఆర్.ఎ.పి) పరిధిలోనే జరిగింది. బాధితులను సంప్రదించిన మీదట, బాధిత కుటుంబాల సర్వే నివేదికల ఆధారంగా బాధితుల సామాజిక ఆర్థిక స్థితిగతుల అధ్యయన ఆధారంగానే నష్టపరిహార అంచనాలు రూపొందించడం జరిగింది. ఈ రహదారి అభివృద్ధి సాధ్యమైనంత తక్కువ ప్రతికూల ఫలితాలు స్థానికుల్లో వుండేలా సకల చర్యలూ తీసుకోవడం జరిగింది.

ఈ ప్రాజెక్టు ప్రతిపాదిత రహదారి అభివృద్ధి వల్ల స్థానిక ప్రజల మీద తక్కువ ప్రభావం ఉందని ప్రజాభిప్రాయ సేకరణ ప్రాజెక్టు బాధిత కుటుంబాల సర్వే, ప్రాజెక్టు వల్ల స్థానచలనం జరిగే కుటుంబాల సామాజిక సర్వే మరియు భూసేకరణ పూర్తి అధ్యయనం వల్ల తెలిసింది

## 7. విస్తరించవలసిన సాంఘిక భద్రతలు:-

చిత్తూరు - పుత్తూరు రహదారి అభివృద్ధి పరుచునపుడు మధ్యలోవచ్చు సమస్యల పూరితంగా కొంతమేరకు నిర్బంధ పునఃనిర్మాణము అమలు పరుచుటకు వీలు కలదు. ఈ నిర్బంధ పునరావాసము వలన ప్రాజెక్టు ప్రాంతము నందలి షెడ్యూలు తెగలవారికి ఎటువంటి నష్టము జరగకుండా సాంఘీక అంచనా తయారు చేయడమైనది. అదియుగాక అంచనా ప్రకారము ఈ చిత్తూరు పుత్తూరు రహదారియు ప్రత్యేకమైన షెడ్యూలు తెగల నివాస ప్రాంతములు లేవు. ఇంకా వివరముగా చెప్పాలంటే, ఈ నిర్బంధ పునరావాసముపై (O.P.4.10) క్రియాత్మక విధానము కాకుండా "బ్యాంకు క్రియాత్మక విధానము" (O.P.4.12) ను చేర్చడం జరిగినది. అయినప్పటికీ పునరావాస చర్యల ప్రణాళికలో ప్రాజెక్టు వలన నష్టపోవు కుటుంబాలలో షెడ్యూలు తెగల కుటుంబాలకు సంబంధించిన విషయాలను చేర్చడం జరిగినది. ప్రస్తుత సాంఘీక యాజమాన్య ప్రణాళికలో వివరణాత్మకమైన పునరావాస చర్యల ప్రణాళికను పొందుపరచడం జరిగినది. ఈ ప్రణాళికలో భూమి మరియు ఇతర ఆస్తులు నష్టపోయిన వారికి నష్టపరిహారము, ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలకు క్రొత్త స్థలమును చేకూర్చుట, మరియు జీవనమునకు ఆర్థిక పునరావాసము మొదలకు చర్యలనే కాకుండా స్త్రీ సంబంధ సమస్యలకు సంబంధించిన అంశాలు, హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నివారణ మరియు, రహదారి భద్రత ముఖ్యంగా అవగాహన కార్యక్రములను కూడా పొందపరచడము జరిగినది.

## 8. హక్కుదాల అభిప్రాయసేకరణ:-

రహదారి విస్తరణ పథకములో నష్టపోవు/లబ్ధిపొందు ప్రజలను భాగస్వాములు చేయుటకు గాను అభిప్రాయ సేకరణ యంత్రాంగమును ఏర్పాటు చేయడం జరిగినది. ఈ పథకమునకు సంబంధించిన అన్ని విషయాలను ముందుగానే ప్రజలకు తెలియజేసి ఇందుకు సంబంధించిన వారి అలోచనలను, అభిప్రాయాలను వారి ప్రాధాన్యతలు మరియు ప్రాజెక్టు రచనలో వారి పాత్రను తీసి కోవడం జరిగినది.

నిర్మాణాలు మరియు భూసేకరణలకు సంబంధించిన వివిధ విషయాలు, ఈ ప్రాజెక్టును సమర్ధవంతంగా అమలు పరుచుటకు సంస్థాపరమైన యంత్రాంగమును ఏర్పాటు చేయడం వంటి విషయాలపై తగు సలహాలు, సూచనలు గ్రామ, మండల మరియు జిల్లా స్థాయిలలో సేకరించడం జరిగినది.

ఈ అభిప్రాయసేకరణ నేరుగా హక్కుదారులు/లబ్ధిదారులతో చర్చించి సేకరించడం జరిగింది. ప్రాజెక్ట్ తయారు చేసేటపుడు షెడ్యూలు తెగల అభివృద్ధికి షెడ్యూలు తెగల అభివృద్ధి ప్రణాళిక తయారు చేయడం జరిగినది. ఈ ప్రాజెక్టును అమలు పరుచునపుడు అభిప్రాయ సేకరణ రహదారి చర్యల ప్రణాళికలో పొందుపరచడం జరిగినది.

## 9. ఆంధ్రప్రదేశ్ రహదారి సెక్టారు ప్రాజెక్టు విధాన కూర్పు:-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పునరావాస మరియు పుననిర్మాణ విధానములో రహదారి సెక్టారు ప్రాజెక్టు పునరావాస, పునర్నిర్మాణ లాభ సంబంధ అంశాలు లేవు. దీని విశ్లేషణ తరువాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, రాష్ట్ర రహదారి అభివృద్ధి సంస్థ ప్రతిపాదించిన ప్రకారము మార్పులు చేయడం జరిగినది. 2005 సంవత్సరమున ప్రతిపాదించిన మార్పులను మన రాష్ట్ర ప్రభుత్వము

ఆమోదించినది. ఆ ప్రకారము ఒక విధాన కూర్పును రహదారి అభివృద్ధి భాగమును ఆమోదించి అందులో రహదారి ప్రాజెక్టుల వలన స్థలమార్పిడి మరియు జీవనమును కోల్పోవడము అనే అంశాలను గూర్చి వివరించడం జరిగినది. ఈ విధాన కూర్పు 2005 ఆంధ్రప్రదేశ్ రహదారి ప్రాజెక్టు విధానానికి అనుగుణంగా పై విషయాలు ఉండవలెనని మరియు సామాజిక యాజమాన్య ప్రణాళిక కూడా ఇందులో భాగంగా ఉండవలయునని చెప్పడం జరిగినది. వీటితో పాటు ఇతర సామాజిక అంశాలైన హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ మరియు రహదారి భద్రతా అంశాలు సామాజిక యాజమాన్య ప్రణాళిక ముఖ్యభాగాలుగా ఉన్నాయి.

ప్రపంచ బ్యాంకు యొక్క ఆర్థిక సహాయంతో అమలు పరచబడుచున్న ఆంధ్రప్రదేశ్ రహదారి సెక్టార్ ప్రాజెక్టు ద్వారా అమలు గానున్న ఈ ప్రాజెక్టు యొక్క "భూసేకరణ మరియు పునరావాస హక్కు" విధాన కూర్పు యొక్క ముఖ్య లక్షణాలు ఏమనగా:-

సాధ్యమైనంత వరకు భూసేకరణ ప్రక్రియ "భూసేకరణ సవరణ చట్టము 1894 ప్రకారము (చర్చల ద్వారా ప్రదానము) జరుగవలెను.

భూసేకరణ తరువాత భూమి కోల్పోయిన వారిలో భూమి లేనివారికి (750 పని దినములు, మార్జినల్ (500 దినములు) లేక సన్నకారురైతు (350 పనిదినములు) లకు ప్రత్యేక పునరావాస సహాయమును కల్పించవలయును.

షెడ్యూలు తెగల వారికి అదనపు ప్రత్యేక సహాయం క్రింద 500 పనిదినములు కల్పిస్తూ భూమిని ఇచ్చుటలో వీరికి ప్రాధాన్యత ఇవ్వవలయును.

ప్రభుత్వ ఉపాధి హామీ పథకాలను గూర్చి తెలియ పరుచుటకు ప్రతి కుటుంబంలో ఒకరికి శిక్షణ ఇవ్వవలయును.

ఈ ప్రాజెక్టు వలన నష్టపోయిన కుటుంబంలో ఇంటిస్థలము గాని లేక వ్యాపార స్థలముగా గాని కోల్పోయిన వారికి పునరావాస స్థలము యొక్క విలువను నష్టపరిహారముగా ఇస్తూ వారికి ఇంటిస్థలము లేక వ్యాపార స్థలముగాని లేక ధనరూపంగాని ఇవ్వవలయును.

ఈ ప్రాజెక్టు వలన నష్టపోయిన కుటుంబాల వారికి ఆర్థిక ప్రమాణాలను పెంపొందించిటకు పశుపోషణ స్థలము, అదనపు సహాయము (240 పనిదినములకు సమానముగా) అవసరమైన సదుపాయమును ఈ విధానములో పొందుపరచడం జరిగినది.

నిరుపేదలకు (రూ. 40,000) కులవృత్తి వారలకు (రూ. 5,000) మరియు ఇతర నిస్సహాయులకు ప్రత్యేక సదుపాయాలను కల్పించడం జరిగినది.

ఎటువంటి ఇతర ఆదాయ సదుపాయం లేని వారికి రహదారి ప్రక్కన నివసించలేక వ్యాపారంచేసి కొనేవారికి వారు తమ పూర్వ జీవన ప్రమాణాన్ని తిరిగిపొందుటకు ప్రత్యామ్నాయ స్థలమును ఇవ్వవలయును.

రవాణా అలెవన్సు అందరికి ఇవ్వవలయును. సామాజిక ఆస్తులను గ్రామ వాసులతో చర్చించి పునర్నిర్మించడం.

పునరావాస చర్యల ప్రణాళికలను అమలు పరుచుటకు కావలిసిన సదుపాయాలను నిర్మాణము, ఆర్థిక వనరులను సమకూర్చుటే మరియు పరిరక్షించుటకు ఒక యంత్రాంగాన్ని ఈ విధాన కూర్పులో పొందు పరచడం జరిగినది.

పట్టిక

**పునః పరిష్కార, పునరావాస హక్కు నిర్దేశ విధానం**

**(రిసెటిల్‌మెంట్ - రెహబిలిటేషన్ ఎంటైటిల్‌మెంట్ ఫ్రేం వర్క్)**

| నష్టపోయిన తీరు | హక్కుదారు ప్రమాణము | పునరావాస హక్కు నిర్దేశిత విధానం |
|---|---|---|
| వ్యవసాయ భూమి | హక్కుదారుడు కుటుంబము | 1. భూసేకరణ చట్ట పరిధిలో అవగాహన తో నష్టపరిహారము.<br>2. పై విదానము ఫలించని యెడల (ప్రభుత్వ అనుమతిలో) తలరించే ప్రాంతంలోని విలువకు మార్కెట్ విలువ వున్న తేడాను పునరావాస సహాయ రూపంలో ఇవ్వడం.<br>3. ఆంధ్రప్రదేశ్ పునరావాస పునర్నిర్మాణ ప్రణాళిక 6.4 అంశము ప్రకారము ప్రత్యామ్నాయ భూమి సమకూర్చినచో, దాని విలువను నష్టపరిహారము నుండి తీసి వేయవలయును. కానీ మిగతా పునరావాస పునర్నిర్మాణ హక్కులను 2005 ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం అందించవలయును.<br>4. భూసేకరణ వలన భూమిని కోల్పోయి భూమిలేని వారుగా మారిన భూమిలేని సన్నకారు, చిన్నకారు రైతులకు (స్వంత దారులకు) 750, 500 మరియు 375 పనిదినములకు సమానమగు కనీస వ్యవసాయ వేతనం మొత్తం, ఏక మొత్తంగా ఇవ్వవలయును.<br>5. పండించిన పంటను కోసుకొనుటకు గాను, కనీసము 3 నెలల ముందుగానే నోటీసు ఇవ్వవలయును. అటుల చేయనిచో పంట నష్టమును చెల్లించవలయును.<br>6. కనీసము కుటుంబంలో ఒకరికి ఆదాయ కల్పన కార్యక్రమములలో శిక్షణ ఇవ్వవలయును.<br><u>షెడ్యూలు తెగలవారికి ప్రత్యేక సదుపాయాలు</u><br>భూకేటాయింపులో ప్రాధాన్యత<br>వారి సంస్కృతి ఆధారంగా వున్న హక్కులు కోల్పోవు యున్నచో (అడవి ఉత్పత్తులు) వారికి 500 పనిదినములకు సమానమగు కనీస వేతముగా ఇవ్వవలయును. |
| పాలివాటా వ్యవసాయదారుడు ఇంటితో కూడిన ఖాళీస్థలము | హక్కుదారుడు | ఈ రకమైన వ్యవసాయదారుడు నష్టపోయిన ఎడల మిగిలిన వాటా కాలమునకు సమానమైన మొత్తం పొందుతాడు.<br>1. భూసేకరణ చట్ట ప్రకారము నష్ట పరిహారము<br>2. 25 శాతము కన్నా ఎక్కువ నిర్మాణమును కోల్పోయినచో (ఇతర నిర్వాసితుల ప్రాంతమునకు తరలించబడే) వర్గములో చేర్చవలయును.<br>3. పథకము వలన నష్టపోయి, నిర్వాసితుల వర్గములో చేరనిఎడల అటువంటి వ్యక్తులు, నష్టపోయిన ఇంటి జాగాకు మరియు నిర్మాణమునకు నష్టపరిహారముతో పాటు నిర్మాణ సామాగ్రిని పొందుటకు అనుమతి మంజూరు చేయబడతారు.<br>4. ఇతర (ప్రాంతాలకు తరలించబడువారు) నిర్వాసితులు:-<br>నష్టపోయిన భాగమునకు నష్టపరిహారము (భాగము లేక పూర్తిగా) బి.ఎస్.ఆర్. లెక్కల ప్రకారం తరుగు లేకుండా |

| | | |
|---|---|---|
| | | నిర్మాణ సామాగ్రి పొందటకు అనుమతి<br>నష్టపోయిన భాగమునకు సమానమైన ఇంటిస్థలము గ్రామీణ ప్రాంతంలో 150 చ॥మీ॥ వరకు అదేపట్టణ ప్రాంతంలో అయితే 75 చ॥మీ॥ వరకు) లేక భౌతిక నిర్వాసితులకు రొక్కం రూపంలో<br>కడు బీదరికంలో వున్న వారికి 40,000 రూపాయలు గృహనిర్మాణమునకు సమకూర్చవలయును.<br>జీవనభృతి రూపంలో 240 పనిదినములు సరిపడు వ్యవసాయ వేతనము.<br>పశుసంరక్షణ శాల (పశువుల దొడ్డి) కి. రూ. 3000.00<br>ఆదాయ వనరులను సమకూర్చుకొనుటకు కులవృత్తుల వారికి, చిన్న వ్యాపారస్తులకు సహాయం ఉపాధి వ్యక్తులకు ప్రతి నిర్వాసిత కుటుంబానికి రూ. 25,000 గ్రాంటుగా ఇవ్వవలయును.<br>నిర్వాసిత కుటుంబాలవారు వారి సామాగ్రిని రవాణా చేసుకొనుటకు రూ. 5000 ఇవ్వబడుతుంది. |
| | కౌలు లేక<br>లీజుదారుడు | నిర్వాసితులు మాత్రం<br>రెండునెలల బాడుగకు సమానమైన రొక్కం<br>రవాణా భృతిగా రూ. 5,000 ఇంటి సామాగ్రిని రవాణా చేసుకొనుటకు |
| వ్యాపార నిమిత్తము ఉపయోగపడు భూమి | హక్కుదారుడు (స్వంతదారుడు మరియు స్వాధీనములో వుండు వ్యక్తి) | 1. వ్యాపార నిమిత్తం ఉపయోగపడు భూమికి నష్టపరిహారము<br>2. నిర్మాణము నష్టపోయిన ఎడల (కొంత భాగము/పూర్తిగా)<br>నష్టపోయిన నిర్మాణమునకు బి.ఎస్.ఆర్. లెక్కల ప్రకారం నష్టపరిహారము తరుగు లేకుండా<br>3. నిర్మాణ సామాగ్రిని సమకూర్యుకొనుటకు అనుమతి.<br>4. 25 శాతం కన్నా ఎక్కువ నిర్మాణం కోల్పోయినచో నష్టపోయిన వ్యాపార /పనిచేయు ప్రాంతమును నిర్వాసి ప్రాంతంగా వర్గీకరించవలయును.<br>5. నిర్వాసితులు:-<br>ప్రత్యామ్నాయంగా 40 చ॥మీ॥ల స్తలం గ్రామాలలో అయితే, అదే విధంగా పట్టణ ప్రాంతాలలో అయితే 25 చ॥మీ॥ స్తలములేక స్థలము విలువకు సరిపడా రొక్కం<br>ప్రతి నిర్వాసిత కుటుంబం రూ. 10,000 ఆర్థిక సహాయం పొందుతారు.<br>6. ప్రత్యామ్నాయ అంగడి/పనిచేయు స్థలమును ప్రాజెక్టు వారే సమకూర్చిన ఎడల నిర్వాసితులు ప్రత్యామ్నాయ స్థలమునకు నిర్మాణ సహాయానికి అనర్హులు.<br>7. ఇతర సహాయము:-<br>జీవన భృతిగా 240 పనిదినములకు సరిపడు వ్యవసాయ వేతనము.<br>నివాస ప్రాంతమునుండి వ్యాపారసముదాయము వరకు రవాణా భృతిగా రూ. 7,000లు<br>వ్యాపార యూనిట్లకు రూ. 2,000 లు రవాణాభివృద్ధి. |
| | హక్కుదారుడు<br>(అనుభవంలో లేని | 1. అతను/ఆమె భూమికి మరియు నిర్మాణమునకు మాత్రమే నష్టపరిహారం పొందుతారు. |

| | | |
|---|---|---|
| | భూస్వామి) | 2. పడగొట్టిన నిర్మాణ సామాగ్రిని తలరించుటకు అనుమతి మంజూరు చేయబడుతుంది. |
| | కాలు/లీజు దారుడు | నిర్వాసిత కౌలుదారుడు<br>రెండు నెలల బాడుగకు సమానమగు రొక్కం నష్ట పరిహారము.<br>వస్తువులను మార్చుకొనుటకు రవాణా భృతిగా రూ. 10,000 లు పొందుతాడు. |
| ఇతర ఆదాయ వనరులు | స్వంతదారుడు నష్టపోయిన కుటుంబం | ఇతర ఆదాయ వనరులు నష్టపోయిన (బావులు, వృక్షములు) ఎడల వాటికి సమానముగా పునరావాస విలువను కట్టించవలెను. |
| హక్కు లేని స్థలమును కలుపు కొనువారు (వ్యవసాయేతర భూమి) | కుటుంబం | ఈ విధమైన కుటుంబం కేవలం ఆ భూమిపైనే ఆధారపడి యుండిన ఎడల అటువంటి వారు కడుబీదవారైతే అతను/ఆమె స్వయం ఉపాధి పొందుటకు సహాయపడవలెను. లేక ఆదాయ వనరులను సమకూర్చుకొనుటకు రూ. 25,000 ఆర్థిక సహాయం చేయవలయును. |
| హక్కు లేని స్థలమును కలుపుకొనువారు (వ్యవసాయేతర భూమి) | కుటుంబం | ఈ విధమైన హక్కులేని స్థలమును కలుపుకొని ఆ భూమిని నివాసమునకు వ్యాపార నిమిత్తం ఉపయోగించుచున్న ఎడల మరియు వారు 25 శాతం కన్నా ఎక్కువ భాగాన్ని కోల్పోయినచో వారిన భౌతిక నిర్వాసితులుగా పరిగణించి పునరావాస పునర్నిర్మాణ కుటుంబానికి యిచ్చు సహాయమును కల్పించచవలయును. అయితే అటువంటి కుటుంబాల వారికి కలుపుకొనిన హక్కు లేని భూమికి నష్టపరిహారం రాదు. |
| ఆక్రమణదారులు (నివాస ప్రాంతం కొరకు) | కడుబీద కుటుంబం | ప్రభుత్వ భూమిని నివాస అవసరాలకు ఆక్రమించకొన్నట్లైతే అటువంటి వ్యక్తికి ప్రత్యామ్నాయ స్థలము లేని ఎడల అతను / ఆమెకు.<br>నిర్మాణమును తొలగించమని నోటీసు<br>పల్లెల్లో అయితే 150 చ॥మీ॥ స్థలం పట్టణంలో అయితే 75 చ॥మీ॥ స్థలము లేక దానికి సమానమైన రొక్కం మరియు నష్టపోయిన నిర్మాణము తరుగు లేకుండా నష్టపరిహారము ఇవ్వవలయును. వారికి వెనుక బడిన తరగతుల సంస్థ ద్వారా ఇల్లు ఇచ్చిన ఎడల, అటువంటి వారు నష్ట పరిహారమునకు అనర్హుడు మరియు రూ. 2000 లు రవాణాభృతిగా పొందుతారు. |
| ఆక్రమణదారులు (వ్యాపార నిమిత్తము) | కడుబీద కుటుంబం కుటుంబము | నిర్వాసిత కుటుంబమునకు ప్రత్యామ్నాయ స్థలం లేక పోయినచో, అతను / ఆమెకు<br>నిర్మాణమును తొలగించమని నోటీసు.<br>గ్రామీణ ప్రాంతంలో అయితే 40 చ॥మీ॥ స్థలము, పట్టణ ప్రాంతం అయితే 25 చ॥మీ॥ స్థలము లేక దానికి సమానమగు రొక్కం తరుగు లేకుండా సమకూర్చవలయును. ఒకవేళ ప్రాజెక్టువారే వీరికి ప్రత్యామ్నాయ వ్యాపార స్తలమును ఇచ్చినట్లయితే వీరికి ఏ విధమైన నష్టపరిహారం గాని, లేక గృహనిర్మాణ భృతిగాని లేక ఆంధ్రప్రదేశ్ రహదారి ప్రాజెక్టు కొరకు సవరించబడిన రూ. 10.000 అంగడి నిర్మాణ సహాయంగాని అందవు.<br>రూ. 1000 లు రవాణా భృతి.<br>రూ. 2000 ఆర్థిక సహాయముగా |

| | | |
|---|---|---|
| | | పథకమువలన నష్టపోయిన కుటుంబము కడు బీదకుటుంబం అయిన ఎడల ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ పథకాల ద్వారా స్వయం ఉపాధి పొందుటకు శిక్షణ ఇవ్వబడుతుంది. |
| బడ్డీకొట్టులు బంకులు | అమ్మకం దారుడు | బంకు ఆకారంలో లైసెన్సు పొంది వుండిన స్థిరమైన ప్రాంతములో అమ్ముకొను అమ్మకముదారులు బడ్డీ కొట్టుదారుడుగా పరిగణింపబడతాడు. అటువంటి నష్టపోయిన ప్రతి అమ్మకందారుడు బంకుకు ప్రత్యామ్నాయ స్తలము లేక రూ. 5000 లు సహాయముగా స్థలము ఏర్పరుచుకొనుటకు.<br>గమనిక:- గుంపుగా ఉండు అమ్మకందారుల (50 ఆపైన)<br>ప్రాజెక్టు వారు వ్యాపార సముదాయమును అభివృద్ధి పరచేపట్టైతే, అటువంటి వారికి ఎటువంటి అదనపు సహాయం అందదు. |
| సాధారణ వసతులు మరియు సాధారణ ఆస్థి వనరులు | గ్రామము/ గ్రామ ప్రజలు | ఈ విధమైన ఆస్థులు గ్రామప్రజల సలహా, సంప్రదింపులతో పునర్నిర్మించవలెను. పౌరవసతులకు కూడా ప్రజలు మరియు సంబంధిత పాలనా వ్యవస్థలను సంప్రదించి పునర్నిర్మించవలయును. |
| ఏవైనా అనుకోని సంఘటన జరిగితే | నష్టపోయిన గ్రామము / వ్యక్తులు | పథకము అమలులో ఏదైనా అనుకోని సంఘటన / సమస్య తలెత్తిన ఎడల, 2005 ఆంధ్రప్రదేశ్ పునరావాస పునర్నిర్మాణ ప్రణాళికను అనుసరించి పరిష్కరించుకొనవలయును. |

**10. భూసేకరణ:-**

ఈ ప్రాజెక్టుకు సుమారు 39 హెక్టార్లు భూమి అవసరమై వుండగా 31 హెక్టార్లు ప్రైవేటు వ్యక్తులది. మిగతా 8 హెక్టార్లు ప్రభుత్వ భూమి. ప్రధానంగా రెవెన్యూ / అటవీ శాఖలకు చెందినది. ప్రైవేటు వ్యక్తుల భూమి భూసేకరణ చట్టం 1894 ప్రకారం సంప్రదింపుల మేరకు సేకరించాల్సి ఉంది. ప్రభుత్వానికి చెందిన భూమి, ప్రభుత్వ నిర్దేశిత విధానాల మేరకు బదలీ చేయించుకోవాల్సి ఉంది. భూసేకరణా ప్రక్రియ-పునఃపరిష్కారం పనులు కాంట్రాక్టరుకు భూమి అప్పగించే లోపుగా పూర్తి చేసుకోవల్సివుంది. నష్టపరిహారపు నిర్ణయం, ఈ నిర్ణయం మేరకు చెల్లింపులు 2009, జూన్ లో చేపట్టాల్సి ఉంది.

| వరుస సంఖ్య | చేపట్టాల్సినచర్య | కాలపరిమితి |
|---|---|---|
| 1. | భూసేకరణ చట్టం సెక్షన్ 4(1) ప్రకారం భూసేకరణకై ప్రకటన ప్రకటించాల్సి ఉంది. | 15.03.2009 |
| 2. | ప్రజానీకం నుంచి వచ్చే అభ్యంతరాల గడువు | 30.04.2009 |
| 3. | భూసేకరణాధికారి ఆధ్వర్యంలో అభ్యంతరాల పరిశీలన | 05.05.2009 |
| 4. | భూసేకరణా ప్రకటన (అంచెల వారీగా) | 10.05.2009 నుంచి |
| 5. | నష్టపరిహార నిర్ణయం-చెల్లింపుల క్రమం (అంచెలవారీ) | 05.06.2009 నుంచి |
| 6. | నష్టపరిహారం చెల్లింపులు భూమికి-నిర్మాణాలకు | 15.06.2009 |

ఈ ప్రాజెక్టుకు 2.65 హెక్టార్ల ఇళ్ళ స్థలము కావాలి. అదేవిధంగా సుమారు 2823 చదరపు నిర్మాణాల స్థలాన్ని సేకరించాల్సి ఉంది. రహదార్లు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో ఈ తొలగించిన నిర్మాణాల నష్టపరిహారాలను ఖరారు చేయాల్సి వుంది. ఎలాగైనాగానీ ఈ నిర్మాణాల విలువల్లో తరుగును పరిగణనలోకి తీసుకోనవసరం లేదు. బాధితకుటుంబాలు నిర్మాణం అవసరాలకు పనికొచ్చే సామాగ్రిని సేకరించుకునేందుకు అనుమతించారు. చెట్లు-పంటల నష్టపరిహార చెల్లింపుల విధివిధానం అనుబంధ పునః పరిష్కార ఆచరణాత్మక ప్రణాళికా (ఆర్.ఎ.పి) నివేదికలో పొందుపర్చబడింది.

## 11. పునః పరిష్కారం (రీ సెటిల్‌మెంట్):-

ప్రతిపాదిత చిత్తూరు-పుత్తూరు పథకంలో బాధితులకు రాష్ట్ర పునః పరిష్కార-పునరావాస పథకం 2005 (ఎ.పి.ఆర్.ఆర్.పి. 2005) పరిధిలో పరిష్కరించాల్సి ఉంది. ఇందుకు అదనంగా రాష్ట్రప్రభుత్వ ఆమోదం పొందిన రహదారి సెక్టారు ప్రాజెక్టుకు సంబంధించిన సవరణలనూ జోడించాల్సి ఉంది. పునరావాస స్తలాలను నిర్వాశిత ప్రాంతానికి చేరువలో రహదారిని ఆనుకుని వుండేలా ప్రతిపాదించారు. ఈ పునరావాస ప్రాంతాలు ప్రధానంగా రహదార్లు మరియు భవనాల శాఖకు చెందినవే. ఈ రహదార్లు మరియు భవనాల శాఖకు చెందిన స్థలాలు లభ్యంకాని పక్షంలో జిల్లా పాలనాధికారులు ప్రభుత్వ స్థలాలను ప్రత్యామ్నాయంగా కేటాయించాల్సి ఉంది. ఈ ప్రభుత్వ స్థలాల గుర్తింపులో జిల్లా పునః పరిష్కార పునరావాస కమిటీలు సహాయపడనున్నాయి.

అమలుపర్చే విధివిధానాలను సామాజిక యాజమాన్య ప్రణాళిక (ఎస్.ఎమ్.పి) సవివరంగా పొందుపర్చబడినందున ఆయా అధికారులు అమలు పర్చాల్సి వుంది. ప్రధానంగా ప్రాజెక్టు బాధిత కుటుంబాల పరిశీలన, సవరించిన జాబితాల తయారు-వారు కోల్పోయిన ఆస్తుల వివరాలు, వారందరికీ గుర్తింపుకార్డులను వారి ఫోటోలతోసహా సిద్ధం చేసి జారీచెయ్యడం, ప్రత్యామ్నాయ స్థలాల కేటాయింపు, గృహనిర్మాణ సహాయం వంటి మౌళిక పరిశీలనలను పూర్తిచేయాల్సి ఉంది. ఏ ఒక్క నిర్మాణమూ తొలగించే వీలులేదు. ఇదే తరహాలో ఏ నిర్మాణమూ ప్రాజెక్టు బాధిత కుటుంబాలు పునః పరిష్కారాన్ని పొందేంతవరకూ అనుమతించే వీలులేదు. రెండో పట్టికలో పేర్కొన్న విధంగా నిర్వాశిత కుటుంబాలు ఉచితనివాశ స్థలాన్ని, గృహనిర్మాణ సహాయనిధిని, పశుశాల సహాయనిధి, రవాణా సహాయాన్ని పొందాల్సి ఉంది.

## 12. పునరావాసం (రెహబిలిటేషన్)

ప్రాజెక్టు మొత్తం అమలుతీరును ప్రాజెక్టు బాధిత కుటుంబాల పునరావాస విధానాన్ని పరిశీలిస్తే, ఏ ఒక్క బాధిత కుటుంబమూ తమ జీవనస్థాయి పెరగకున్నా గతకాలపు స్థాయినైనా పొందేలా రూపొందించారు. ప్రభుత్వ భూముల్ని బాధితులకు కేటాయిస్తూ, ఆర్థిక సహకారాన్ని నష్టపరిహారాన్ని వారు కోల్పోయిన భూ విలువకు సమానంగా అందివ్వడం అవుతుంది. భూమి కోల్పోయిన నిర్వాశితులైన ప్రాజెక్టు బాధిత కుటుంబాలకు చిన్న-సన్నకారు రైతాంగానికి ఆర్థిక సహకారం అందివ్వబడింది. అంతేకాకుండా ప్రభుత్వం చేపడుతున్న ఆర్థిక సాధికారతా కార్యక్రమాల్లో వారి వారి సామర్థ్యాలను బట్టి స్థానం కల్పించబడింది. పేదరిక రేఖకు దిగువన వున్న కడుపేద కుటుంబాలకు ఎస్సీ-ఎస్టీ వంటి వెనుకబడిన వర్గాలకూ రాయితీలతో కూడిన రుణసదుపాయం కల్పించబడుతుంది. ఈ తరహా సదుపాయం కర్నూలు-దేవరకొండ రహదారి అభివృద్ధి పథకానికి అన్వయించడం జరిగింది. ఈ రాయితీలతో కూడిన పునరావాస సహకారం బాధిత కుటుంబాల జీవనస్థాయిని పెంచేందుకు దోహదపడేదిగా ఉంది. బాధిత కుటుంబాల్లో అర్హులైన వారికి, వారి సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకునేదిగానైనా, లేక నూతన సాంకేతికతను అలవర్చుకునేదిగానైనా, లేక నూతన సాంకేతికతను అలవర్చుకునేలా అయినా శిక్షణను యిచ్చి, వారి కుటుంబ ఆదాయ మెరుగుదలకు కృషి చేయడం జరిగింది. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల్లో బాధిత కుటుంబాలకు ప్రాధాన్యతను ఇవ్వడం సముచితం. ప్రభుత్వేతర సంస్థల ద్వారా బాధిత కుటుంబాలు పునరావాస సదుపాయాలను పొందేలాగ కాకుండా, సద్వినియోగం చేసుకునేలా సహాయపడుతున్నాయి. పథక కీలకబాధ్యతలు ప్యాకేజ్ మేనేజర్ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు) ప్రభుత్వ శాఖాలను సంప్రదించి, ఇందిరా క్రాంతి పథకం వంటి ప్రభుత్వ పథకాల్లో బాధితులను భాగస్వాములను చేసే కృషి చేయడం జరుగుతూఉంది.

వెనుకబడిన వర్గాల వారికి చిన్న చిన్న వాణిజ్యాలు చేసుకునేందుకు అనువుగా వాణిజ్య స్థలాలను కేటాయిస్తున్నారు. ఈ తరహా కృషి వలన ప్రాజెక్టు బాధిత కుటుంబాలు, ప్రభుత్వ పథకాల ద్వారా వారి వారి సామాజిక ఆర్థిక మెరుగుదలను సాధించేలా రూపొందించడం జరిగింది.

## 13. ఇతర సామాజిక అంశాలు:-

### 13.1 గిరిజన మరియు ఇతర వెనుకబడిన వర్గాలు:

ప్రతిపాదిత ప్రాజెక్టు ద్వారా వ్యక్తులు నష్టపోతున్న విలువల పరిరక్షణకుగానూ సామాజిక యాజమాన్య ప్రణాళిక (ఎస్ఎమ్పి)లో తగు రక్షణ చర్యలు చేపట్టడం జరిగింది. గిరిజన తెగలకు చెందిన ప్రాజెక్టు బాధితులకు పునరావాస పథకంలో అదనపు రాయితీలను, చర్యలను పొందు పర్చడం జరిగింది. ప్రత్యామ్నాయ భూమి కేటాయింపు తగు ప్రాధాన్యతను ఇస్తూ, గిరిజన ప్రాంతాలకు ఆవల ప్రత్యామ్నాయ కేటాయింపు జరిగిన పక్షంలో 25శాతం మేరకు అదనపు పునరావాస గ్రాంటును కేటాయించారు. గృహనిర్మాణ సహకారంను ప్రత్యామ్నాయ ఇంటిస్థల కేటాయింపులో అందించారు. గిరిజన తెగలతో పాటు, పేదరికరేఖకు దిగువన వున్న నిరుపేద వర్గాలకు, మహిళా ఆధ్వర్య కుటుంబాలకు షెడ్యూల్డ్ కులాలకు ఈ అదనపు రాయితీలను వర్తించనున్నారు. ఇక ఆచరణలో భాగంలో అన్ని తరహాల వెనుకబడిన వర్గాలకు పథక నిర్మాణ పనుల్లో ఉపాధి కల్పనకు ప్రాముఖ్యతను ఇవ్వనున్నారు.

### 13.2 లింగపర అంశాలు (జెండర్)

ప్రాజెక్టు బాధితుల్లో వెనుకబడిన వర్గాలను విభజించేక్రమంలో మహిళలను వ్యక్తిగతంగా అదనపు సహకారానికై ఎంపిక చేశారు. పునరావాస పథకంలో ప్రత్యేకతను కల్పించారు. ఆమోదిత మహిళలను ప్రాజెక్టు పనుల్లో పురుషులతో సమానంగా, సమాన పనికి సమాన వేతనాన్ని అమలు పర్చేందుకై సంకల్పించారు. ఎక్కడైతే ఆమోదిత మహిళలు స్వయం సహాయక బృందాల ద్వారా ముందుకు వస్తారో వారిని ప్రాజెక్టు అమలులో భాగస్వాముల్ని చేయనున్నారు. ప్రాజెక్టుని నిర్వహించినంత కాలమూ ప్రభుత్వేతర సంస్థ ద్వారా మహిళలను భాగస్వాముల్ని చేయ సంకల్పించారు.

### 13.3 బాలకార్మికులు:

నిర్మాణాయుత పనుల్లో బాలకార్మికులను వినియోగించరాదు. నిర్మాణ సంస్థలతో కుదుర్చు ఒప్పందాల్లో ఈ అంశం కీలకమైంది. ప్రాజెక్టు నిర్వాహణలో అత్యంత కఠినంగా ఈ అంశాన్ని అమలుపర్చనున్నారు.

### 13.4 రహదారి భద్రతా విద్య:

సామాజిక అంచనాలు, భాగస్వామ్య పక్షాల సంప్రదింపులతో 'రహదారి భద్రత' ఓ ప్రధాన అంశమైనది. స్థానిక ప్రజలు, రహదారి వినియోగదారులు వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేసిన మీదట, ఈ ప్రాజెక్టు పూర్తయ్యే నాటికి వాహనాల వేగం, రవాణా ప్రవాహం ప్రముఖంగా పెరగనున్నాయి. ఏమైనాగాని స్థానిక ప్రజల్లో రహదారి వినియోగంపై అవగాహనను, రవాణా నియమనిబంధనలతో పాటు భద్రతా అంశాలను పేర్కొంటూ లేదా, సామాజిక యాజమాన్య ప్రణాళిక (ఎస్.ఎమ్.పి) లో రహదారి భద్రతా అంశాన్ని ఓ అంశంగా పేర్కొనాల్సి వచ్చింది. ప్రభుత్వేతర సంస్థల ఆధ్వర్యంలో రహదారి భద్రతా అంశం పట్ల అవగాహన పెంపొందిచడం ప్రధానాంశమైంది.

### 13.5 హెచ్.ఐ.వి/ఎయిడ్స్ విస్తృతి - నివారణ:

రహదారి రవాణా విస్తరిస్తున్న క్రమంలోనే, లారీల రాకపోకలు, రహదార్ల వినియోగదార్లూ పెరుగుతున్న కారణంగా వ్యభిచారం విస్తరించే అవకాశం ఉంది. ఈ కారణంగా ఎయిడ్స్ విస్తరించే అవకాశాలూ ఉన్నాయి. ఈ ప్రాజెక్టు సామాజిక బాధ్యతగా ఎయిడ్స్ విస్తృతిని నివారించడానికై ఆచరణాక్రమాన్ని రూపొందించాల్సి వచ్చింది. ఇందుకై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా మండలి (ఎ.పి.ఎస్.ఎ.సి.ఎస్) సమన్వయంతో రాష్ట్ర రహదారి సెక్టారు ప్రాజెక్టు, కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. ఈ ప్రణాళిక కర్నూలు-దేవరకొండ రహదారి సైతం జతచేయబడింది. ప్రభుత్వేతర సంస్థ (ఎన్.జి.ఓ.) ఆధ్వర్యంలో ఈ ప్రణాళిక రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా మండలి (ఎ.పి.ఎస్.ఎ.సి.ఎస్) తో సన్నిహితంగా పనిచేసే సంస్థల ద్వారా అమలుకై సంసిద్ధంగా వుంది. ఇందుకు యాజమాన్య శక్తులూ సముఖంగా వున్నాయి.

**14. అమలు పరుచు యంత్రాంగములు:-**

సమగ్ర సామాజిక యాజమాన్య ప్రణాళికలో పునరావాస చర్యల ప్రణాళిక ఒక భాగము ఇది కాక హెచ్.ఐ.వి. / ఎయిడ్స్ వ్యాప్తి నిర్మూలన, రహదారుల సంరక్షణ చర్యల ప్రణాళికలను కూడా ఇందులో భాగంగా తయారు చేయడం జరిగినది.

ఈ సాంఘీక యాజమాన్య ప్రణాళికలలో వివిధ హక్కుదారులు, (ప్రాజెక్టులో నష్టపోవువారు) గుర్తించిన గ్రూపువారు మరియు అమలు పరుచుతుంటారు.

ఉదాహరణకు:- భూసేకరణ మరియు నిర్మాణముల సేకరణ సందర్భములలో వచ్చు సమస్యలను ఆంధ్రప్రదేశ్ పునరావాస, పునర్నిర్మాణ పథకం ద్వారా పరిష్కరించవచ్చు. అదే విధంగా హెచ్.ఐ.వి. / ఎయిడ్స్ సమస్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారాను, రహదారి సురక్ష సమస్యలను రవాణాశాఖ ద్వారాను పరిష్కరించవచ్చును. అందువలన సామాజిక యాజమాన్య ప్రణాళిక సక్రమముగా అమలు జరుపుటకు పై మూడు శాఖల మధ్య సత్సంబంధాలు ఎంతో అవసరము. ఇందుకుగాను ప్యాకేజి మేనేజర్‌కు (ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు స్థాయి అధికారి) సమాజ యాజమాన్య ప్రణాళికను అమలు చేయు బాధ్యత అప్పగించవలెను.

అందువలన, నిర్ణయించబడిన పునరావాస చర్యల ప్రణాళిక ఈ క్రింది విధంగా విభజించబడినది.

1. పునరావాస చర్యల ప్రణాళిక జిల్లా పరిధి పునరావాస పునర్నిర్మాణ కమిటీ ఒప్పుకొనవలయును. 2005 ఆంధ్రప్రదేశ్ పునరవావాస పునర్నిర్మాణ ప్రణాళికలోని అంశాల ప్రకారం హక్కుదారులకు అవకాశం కల్పించవలయును.
2. పునర్నిర్మాణ ప్రణాళికను (ఆర్.ఎ.పి) అమలు తీరును జిల్లా పునర్నిర్మాణ మరియు పునరావాస కమిటీ పర్యవేక్షిస్తుంది.
3. భూసేకరణ మరియు పునరావాస పునర్నిర్మాణ సమస్యలను 1894 భూసేకరణ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ పునరావాస పునర్నిర్మాణ ప్రణాళిక 2005 క్రింద ఒక అధికారి ద్వారా అమలు పరచవలయును.
4. ప్యాకేజ్ మేనేజర్ ఏదైనా స్వచ్ఛందసంస్థ సహాయంతో పునరావాస చర్యల ప్రణాళిక లోని ఇతర అంశాలను అమలు పరుచుతుంది. ఉదా: హెచ్.ఐ.వి. / ఎయిడ్స్, రహదారి సురక్షిత లోపాలను సంబంధిత ప్రభుత్వ శాఖలైన ఎ.పి.ఎస్.ఏ.సి.ఎస్ మరియు రవాణాశాఖ సహాయంతో అమలు పరచడం జరుగుతుంది.

**15. బడ్జెట్టు:-**

మొత్తం సామాజిక యాజమాన్య ప్రణాళిక (ఎస్.ఎమ్.పి) అమలుకై (భూసేకరణ మరియు పునరావాస కల్పనలతో కలుపుకుని) 5.89 కోట్ల రూపాయలుగా అంచనా వేయబడింది. ఈ వ్యయ అంచనాల్లోనే భూ పరిహారం, ప్రాజెక్టు వలయు ఇతర వనరులు, పునరావాస సహాయం, పునః పరిష్కార స్థలఅభివృద్ధి వంటి అంశాలన్నీ వుంటాయి. పాలనా వ్యయం - ప్రభుత్వేతర సంస్థల వ్యయం, శిక్షణను ఇచ్చేందకై అయ్యే వ్యయం అన్నీ పొందు పరచడం జరిగింది. ఎయిడ్స్ నియంత్రణా వ్యయం, రహదారి భద్రతా అంశవ్యయం సంబంధిత ప్రణాళికల ద్వారా తయారు కావాల్సి వుంది.

## పట్టిక 1

వెనుకబడిన వర్గాలకు చెందిన నిరాశ్రయులు

ఆర్థిక స్థాయి

| వరుస సంఖ్య | స్థాయి | పేదరిక రేఖ దిగువన | పేదరిక రేఖకు పైన | మొత్తం |
|---|---|---|---|---|
| 1. | షెడ్యూల్డ్ కులాలు | 71 (79.77) | 18 (20.23) | 89 (100) |
| 2. | షెడ్యూల్డ్ తెగలు | 19 (90.40) | 2 (9.60) | 21 (100) |
| 3. | డబ్ల్యు. హెచ్. హెచ్ (మహిళల మీద ఆధార పడ్డ కుటుంబాలు) | 70 (77.77) | 20 (22.23) | 90 (100) |
| 4. | ఇతరములు | 280 | 121 | 301 |
| | **మొత్తం** | **440** | **161** | **601** |

## పట్టిక 2

| వరుస సంఖ్య | గొలుసు కట్టు | | చట్టపరంగా ప్రస్తుతం ఉన్న రహదారి వెడల్పు (మీటరు) (Existing Right of way) | ప్రతిపాదిత రహదారి వెడల్పు (మీటరు) (Proposed Right of way) | అభివృద్ధి పర ప్రతిపాదనలు |
|---|---|---|---|---|---|
| | నుండి | వరకు | | | |
| 1 | 3.450 | 14.850 | 12–20 | 25 | నాలుగులైన్ల నిర్మాణం విభజనతో కూడిన వాహన దారి |
| 2 | 15.100 | 36.0350 | 20–35 | 25 | వంపుల మెరుగుదల |
| 3 | 36.350 | 42.500 | 14–18 | 25 | విస్తరణ |
| 4 | 42.500 | 45.875 | 20–22 | 18 | విస్తరణ |
| 5 | 52.040 | 53.980 | – | 45 | బైపాస్ |
| 6 | 54.050 | 55.400 | 20 | 25 | విస్తరణ |
| 7 | 60.100 | 60.450 | 24 | 25 | విస్తరణ |